
# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



కాచిగూడలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

కాచిగూడ, అక్టోబర్ 30: ప్రజలకు కావాల్సింది అభివృద్ధితో పాటు భరోసా అని, అది కేవలం ఒక్క బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ 100కు పైగా సీట్లు గెలుచుకోవడం, అదే విధంగా అంబర్‌పేటలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు. సోమవారం కాచిగూడలోని మోతీలాల్‌నెహ్రూనగర్, రహమత్‌బాగ్, చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో మందలాది మందితో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా స్థానిక ప్రజలు ఏకగ్రీవ తీర్మాణాలతో ప్రచారంలో పాల్గొనడం విశేషం. బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు ఏ బస్తీ, కాలనీకి వెళ్లిన మహిళలు, స్థానికులు మంగళహరతులతో బ్రహ్మరథం పడుతూ ఆదరిస్తున్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపడంతో అంబర్‌పేట అభ్యర్థి గెలుపు సులువుగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. కాచిగూడలో పలు పార్టీల కార్యకర్తలందరూ రాజకీయాలకు ఆతీతంగా బీఆర్‌ఎస్ ప్రచారంలో పాల్గొనడం పార్టీకి కొండంతా బలం చేకూరింది. ఈ కార్యక్రమంలో పూలిజాల గెల్వయ్య, బండ సూరి, డివిజన్ అధ్యక్షుడు ఎర్రభీష్మాదేవ్, సునీల్‌బిడ్లాన్, రవీందర్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, శాంతి, ప్రతిభ, ఓం ప్రకాశ్‌యాదవ్, కె.సదానంద్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బి.కృష్ణాగౌడ్, ఎల్.రమేశ్, మహేశ్‌కుమార్, పట్లూరి సతీశ్, పాండురంగ, క్రాంతి, మున్నాసింగ్, శ్రీశైలం, శేషు, బబ్లూ, అశోక్, అంటోని, నర్సింగ్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రెడపాక రాము, కిశోర్, బబ్బితో పాటు స్థానికులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మంగళహారతి ఇస్తున్న మహిళలు



ఓటర్లకు చాయ్ అందిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు



బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను సన్మానిస్తున్న కాచిగూడ మర్వాడీలు

## ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన

- ప్రతి ఇంటికీ 'ప్రౌడ్ టూ బీ ఏ ఓటర్' స్టిక్కర్లు అతికించి అవగాహన కలిపిస్తున్న సిబ్బంది




బుర్జుగల్లీలో స్టిక్కర్లు అతికిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

అంబర్‌పేట, అక్టోబర్ 30: ఓటర్లలో చైతన్యం తీసుకువచ్చేందుకు వారు స్వచ్ఛందంగా బయటకు వచ్చి ఓటు వేసేందుకు జీహెచ్‌ఎంసీ స్టిక్కర్ల అతికింత కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రౌడ్ టూ బీ ఏ ఓటర్(ఓటరుగా గర్వపడు) స్టిక్కర్లను ప్రతి ఇంటికీ అతికింపజేస్తున్నది. అంబర్‌పేట నియోజకవర్గంలో ఉన్న ఐదు డివిజన్లు కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్ల పరిధిలో ఉన్న 236 పోలింగ్ కేంద్రాల చుట్టు పక్కల బీఎల్ఓలు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది చేత స్టిక్కర్లను అతికిస్తున్నారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్క ఓటరు కూడా ఇంటి నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలనే ఉద్దేశంతో ఈ స్టిక్కర్లను ఇంటి వద్ద గేటు, తలుపులకు అతికిస్తున్నారు. ఉదయం ఈ స్టిక్కర్‌ను చూసిన వెంటనే ఓటు వేయాలని గుర్తుకు వచ్చేలా దీన్ని అతికిస్తున్నారు. మొత్తం మీద పోలింగ్ శాతం పెంచడానికి ఇది దోహదం చేస్తుందని అధికారులు చెప్పారు.

## నవంబర్ 5న వైశ్యుల బిజినెస్ మీట్

కాచిగూడ, అక్టోబర్ 30: వాసవి బిజినెస్ గ్రూప్ ఆధ్వర్యంలో నవంబర్ 5వ తేదీన బేగంపేటలోని టూరిజం ప్లాజాలో వైశ్యుల బిజినెస్ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు వీబీజీ వ్యవస్థాపకులు మడిపడిగె రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..వైశ్యుల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశంలో వైశ్య వ్యాపారులు పాల్గొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. వివరాలకు 9121574282, 8977386707లో సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా ప్రచారం..



ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న భీష్మాదేవ్ తదితరులు

కాచిగూడ, అక్టోబర్ 30: ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాచిగూడ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎర్రభీష్మాదేవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్‌లోని చెప్పలబజార్, నింబోలిఅడ్డా తదితర ప్రాంతాల్లో సోమవారం కార్యకర్తలతో కలిసి విసృత ప్రచారం నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తోనే సాధ్యమని ఓటర్లను కోరారు. స్థానికుల ఆదరణ చూస్తుంటే అంబర్‌పేటలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని చిత్తుగా ఓడించి, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, శేషుపేరి, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, పవన్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3 నుంచి నామినేషన్లు

- తాసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ
- ఒకరు నాలుగు నామినేషన్ సెట్లు వేయొచ్చు
- అభ్యర్థితోపాటు నలుగురికే అనుమతి
- ఉదయం 11 నుంచి 3 గంటల వరకు స్వీకరణ
- నియోజకవర్గం ఎన్నికల అధికారి అపర్ణ



అంబర్‌పేట, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నవంబర్ మూడో తేది నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నామని అంబర్‌పేట నియోజకవర్గం ఎన్నికల అధికారి(ఆర్ఓ) అపర్ణ తెలిపారు. నామినేషన్లను అంబర్‌పేట తాసీల్దార్ కార్యాలయంలో స్వీకరిస్తున్నామన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఆమె వివరించారు. ఉద యం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుదని చెప్పారు. ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ సెట్లు వేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాటు చేశామని వెల్లడించా రు. పీఓ, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చామని చెప్పారు. మొత్తం 800 మంది పీఓ, ఏపీఓలకు శిక్షణ పూర్తయిందని, అలాగే ఓటింగ్ శాతం పెంచేందుకు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నామినేషన్ పరిశీలన రోజుకు అభ్యర్థికి 25 ఏండ్లు నిండి ఉండాలన్నారు. ఈవీఎంలను నారాయణగూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో గల స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచామని పేర్కొన్నారు. మొత్తం 2,500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాలుపంచుకుంటున్నారని చెప్పారు. నామినేషన్ వేసే కేంద్రానికి వంద మీటర్ల దూరం వద్దనే అందరు ఆగిపోవాలని, మూడు వాహనాలను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 5వేలు, మిగతా వారికి రూ.10వేలు ధరావత్ చెల్లించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీయించడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సం బంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే సీ–విజిల్ ద్వారా తెలియజేయవచ్చని వివరించారు. పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఇంటికి 'ప్రౌడ్ టూ బీ ఏ ఓటర్' స్లిప్‌లను అంటించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.